


# విజయభాను

విశాఖపట్నం, బుధవారం 03-08-2022 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 271 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఏపీలో పింగళి వెంకయ్య 146వ జయంతి ఉత్సవాలు

### సీఎం జగన్ నివాళులు



అమరావతి విజయభాను న్యూస్) : జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 146వ జయంతి ఉత్సవాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంగళవారం ప్రారంభించారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పింగళి జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం ప్రారంభించి, తిలకించారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రించిన పింగళి వెంకయ్య చిత్రపటాన్ని సీఎం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (కమ్యూనికేషన్స్) జీవీడీ.కృష్ణమోహన్, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, మొండితోక అరుణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్ శర్మ, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, సమాచార శాఖ కమిషనర్ తమ్మా విజయ్‌కుమార్ రెడ్డి, తరువాయి 6లో..

## భూ వివాదాల పరిష్కారం కోసం ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలి

- సర్వే ప్రక్రియలో నాణ్యత చాలా ముఖ్యం
- హక్కుదారులకు ఎలాంటి నష్టం చేకూరదు
- గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సదుపాయం రావాలి
- భూ వివాదాల పరిష్కారానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష



అమరావతి (విజయభాను న్యూస్) : జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమీక్షా సమావేశంలో భూ వివాదాల పరిష్కారం కోసం సీఎం జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. జగనన్న భూరక్ష హక్కు కింద సమగ్ర సర్వే ముగిశాక కూడా ట్రైబ్యునళ్లు కొనసాగనున్నట్లు వెల్లడించారు. ప్రతి మండల కేంద్రంలో భూ వివాదాల పరిష్కారం కోసం ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని, శాశ్వత ప్రాతిపదికన ఈ ట్రైబ్యునల్ పనిచేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

సర్వే సందర్భంగా కూడా తలెత్తే వివాదాల పరిష్కారానికి సరైన యంత్రాంగం ఉండాలని అధికారులకు వెల్లడించారు. మొబైల్ ట్రైబ్యునల్ యూనిట్లు ఉండాలని, దీనిపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. భూ వివాదాల పరిష్కారంపై రాష్ట్రంలో అత్యుత్తమ వ్యవస్థను తీసుకురావాలని అధికారులకు సీఎం ఆకాంక్షించారు.

సీఎం జగన్ ఇంకా మాట్లాడుతూ శాశ్వత ప్రాతిపదికన ప్రతిమండల కేంద్రంలో కూడా భూ వివాదాల పరిష్కారానికి ట్రైబ్యునల్స్ ఏర్పాటు చేయాలి. దీనివల్ల న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుంది. వివాదాల్లో ఉండి తరాలతరబడి హక్కులు పొందలేని పరిస్థితి ఉండకూడదు. సర్వే సందర్భంగా ప్రభుత్వంతో వివాదాలు, వ్యక్తిగత వివాదాల ఇలా అంశాల వారీగా గుర్తించాలి. సర్వే నంబర్ల జాబితాలో ఈ వివాదాలను కూడా పేర్కొనాలి. దీనివల్ల కొనుగోలుదార్లకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా లేదా అన్నది తెలుస్తుంది. అదే సమయంలో ఆ వివాదాలను పరిష్కరించే తరువాయి 2లో..

## ద్రవ్యోల్బణం నియంత్రణలో కేంద్రం విఫలం

- ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ఆర్.బీ.ఐ కి ఉంది
- ధరల పెరుగుదలతో సామాన్యుడిపై భారం
- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ఆదాయాన్ని లూటీ చేస్తోంది
- వలస కూలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- చిన్న పొదుపు స్కీములపై వడ్డీ రేట్లు పెంచాలి
- తిరుమల దేవదేవుడిపై కూడా జీఎస్టీనా?
- రాజ్యసభలో ధరల పెరుగుదలపై చర్చలో విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : ద్రవ్యోల్బణం నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై మంగళవారం రాజ్యసభలో జరిగిన స్వల్ప తరువాయి 2లో..

### రుషికొండ నిర్మాణాలు..

## వైసీపీ చేస్తున్న అతిపెద్ద అరాచకం

### సీఎం జగన్‌పై ఎమ్మెల్సీ మాధవ్ మండిపాటు



వార్త 8లో..

## అచ్యుతాపురం సెజ్‌లో మళ్లీ విషవాయువు కలకలం...



### 50మందికి అస్వస్థత

అచ్యుతాపురం, (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో మరోసారి విష వాయువు లీకైంది. సీడ్స్ దుస్తుల ఫ్యాక్టరీలో రసాయన వాయువు లీకేజీ కారణంగా దాదాపు 50మంది మహిళా ఉద్యోగులు అస్వస్థతకు తరువాయి 2లో..

## దేశభక్తి ఉప్పొంగేలా వేడుకలు

### ఘనంగా పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి వేడుకలు

### రామకృష్ణా బీచ్ లో ర్యాలీ





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అజాది కా అమృత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 2 న జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య మరియు బళ్ళారి రాఘవ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళ వారం ఉదయం 6.00 గంటలకు రామ కృష్ణా బీచ్ కాళీ మాతా టెంపుల్ నుండి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు నిర్వహించిన ర్యాలీలో నగర మేయరు, జి వియం సి కమిషనరు లక్ష్మీషా, తరువాయి 6లో..



# అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

**- రాష్ట్ర ప్రజానీకం సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయం - విద్యా రంగం అభివృద్ధిలో సీఎం ప్రత్యేక విజన్**

**- పార్టీలకతీతంగా సామాజిక పింఛన్ల పంపిణీ - ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**



ఆముదాలవలస, (విజయభాను న్యూస్): కులం,మతం, వర్గం, ప్రాంతం వంటి వాటికి అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమల అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అర్హులైన వారికి సామాజిక పింఛన్లకు పంపిణీ చేశారు.నియోజకవర్గంలో ఆమదాలవలస, పొందూరు,బూర్జ సరుబుజ్జిలి మండలాలకు మరియు మున్సిపాలిటీ కు సంబంధించి నూతనంగా సుమారు 1200 సామాజిక పింఛన్లు మంజూరు అయ్యాయి. ఆమదాలవలస మండలం కు సంబంధించి నూతనంగా 240 పింఛన్లు మంజూరు అయ్యాయి.వీటిని బుధవారం స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాపతి మాట్లాడారు. మధ్యవర్తులు లేకుండా,దళారీ వ్యవస్థకు దూరంగా గ్రామాల్లో సామాజిక పింఛన్లు పొందటంతో, అర్హులైన వారు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు.ఒకప్పుడు సామాజిక పింఛన్ ఒక పార్టీ వర్గానికి చెందినవారికే అధికంగా దక్కేవన్నారు.జగన్మోహన్ రెడ్డి సీఎం గా అధికారం చేపట్టిన అనంతరం, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు వెల్లువలా చేరుతున్నాయన్నారు. గతంలో పింఛన్లు పొందేందుకు గ్రామ నాయకుల చుట్టూ, మండల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవన్నారు.నేడు గ్రామ స్థాయిలో సచివాలయాలు ద్వారా నేరుగా పలు సేవలు ప్రజలకు అందుతున్నాయన్నారు.ప్రతి పథకానికి అర్హులైన వారిని గుర్తించే విధంగా గ్రామ వాలంటీర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారన్నారు.పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు..పేదలకు, వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు, మానసిక వైకల్యం కలిగిన వారిని ప్రతి గ్రామంలోనూ గుర్తిస్తున్నారన్నారు..,వీరికి ప్రతి నెల 1వ తేదీ నాటికి సామాజిక పింఛన్లకు కింద నగదు జమచేయడం జరుగుతుందన్నారు.విద్యా వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమూలంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.నాడు నేడు పథకం ద్వారా సర్కారీ పాఠశాలలో సరికొత్త సింగారింపు లకు నోచుకుంటున్నాయన్నారు.అమ్మ ఒడి, విద్యా ధీవన వంటి కార్యక్రమాలు ద్వారా పలువురు తల్లిదండ్రుల అభిమానాన్ని, ఆత్మీయతను సీఎం జగన్మోహన్ రెడ్డి చూరగుంటున్నారని అన్నారు. పరిపాలనలో ఒక విజన్ ఉన్న నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రజాసంక్షేమానికి బాసటగా నిలుస్తుందన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పాల్గొన్నానన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన ప్రభుత్వం అందించిన లబ్ధిని ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది వివరిస్తున్నప్పుడు.. సీనియర్ నేతగా సంతోషానికి గురయ్యానన్నారు.ప్రతి లబ్ధిదారుడు గత మూడేళ్లుగా మూడు లక్షల నుండి,5 లక్షల వరకు వివిధ సంక్షేమ పథకాలు లో భాగంగా ప్రయోజనం పొందుతున్న విషయం హర్షణీయమన్నారు. గ్రామస్థాయిలో పార్టీలకు అతీతంగా ప్రజానీకం సీఎం జగన్మోహన్ రెడ్డి కి జేజేలు పలుకుతున్నారన్నారు..ప్రజలకు మేలు చేసే పాలకులు ఎవరో ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీలు సోమరాజు జగన్నాథం,మానుకొండ రమణ, పి ఎ పి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు,డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంపీటీసీ లు కుటికుప్పల సన్యాసిరావు, పొన్నాడ అనసూయమ్మ,సర్పంచులు దశరథ,కిషోర్,దాసు నాయుడు, నాయకులు ప్రభాకర్,అనిల్,టిర్లంగి రామారావు,నీలరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణలు పరిశీలించిన అధికారులు



శ్రీకాకుళం (విజయభాను న్యూస్): శ్రీకాకుళం నగరం గోవిందనగర్ వృషభాద్రి రోడ్ లో ఉన్న రిజర్వ్ స్థలంలో ఆక్రమణలు తొలగింపునకు కొద్దిరోజుల క్రితం స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కాలనీ కి చెందిన రిజర్వ్ స్థలంలో స్థానికులు అందరూ కలిసి కొంత నగదును ఏర్పాటు చేసుకొని ఖాళీ స్థలంలో డెబ్రెస్ వేసి ఎత్తు చేసి మొక్కలు నాటడంతో పాటు కూర్చునేందుకు బల్లలు వేసేందుకు సమయత్తమవుతున్నారని ఈ నేపథ్యంలో ఆక్రమణలు తొలగించాలని పరిశీలనకు వచ్చిన అధికారులు కి 19 వ డివిజన్ నాయకులు బిర్ల%శీ%గి రామమోహనరావు వివరించారు.ఆక్రమణలు తొలగిస్తామని మున్సిపల్ కార్పొరేషన్ టీపీఎస్ అప్పలరాజు హామీ ఇచ్చారు.అలాగే ఆక్రమణదారులు సంబంధిత స్థలాన్ని అమ్మకానికి అదేవిధంగా అద్దెకు ఇవ్వడానికి చూపుతున్నారని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న స్థలాలు అమ్మకాలు జరపకూడదని ,అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీపీఎస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 19 వ డివిజన్ నాయకులు బిర్లంగి రామమోహనరావు, మున్సిపల్ సిబ్బంది కృష్ణ, రామారావు స్థానికులు మూల గోవిందరావు, డోల తవిటినాయుడు,కవిటి చిరంజీవి,రౌతు చంద్రినాయుడు,బొడ్డేపల్లి సత్యనారాయణ ,లోకిరెడ్డి శ్రీనివాసరావు,కొంఖ్యాన సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం నిలుపుదల చేయాలని కోరుతూ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

ప్రజల ఓటరు కార్డులకు ఆధార్‌ను లింక్ చేసే ప్రక్రియను ప్రభుత్వం ఎన్నికల కమిషన్ చేపట్టింది. దీనిని వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. ఓటరు నమోదుకు ఇప్పటికే ప్రభుత్వ శాఖలు జారీ చేసిన ఫొటోతో కూడిన వివిధ గుర్తింపుకార్డులను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. దీనికి తోడు ఇప్పుడు 6బిలో ఆధార్‌కార్డు లేకపోతే ఇతర ఆధారాలు అనేకాలమ్ పెట్టారు. ఆధార్‌కార్డులు లేనివారు ఎవరుంటారు? ఓటు ఎవరికి వేయాలన్నది, ఎవరికి వేసారన్నది ఓటరు హక్కు ,ఇదిగోప్యం ఇప్పుడు ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం వలన ఈగోప్యతకు ప్రమాదముంటుంది. ఇది ప్రజల హక్కును హరించడమే అవుతుంది. ఆధార్ అనుసంధానం తప్పని సరికాదు. ఐచ్ఛికం అంటున్నారు. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం రేషన్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్సు , పాస్‌పోర్టు, ఉద్యోగ గుర్తింపుకార్డు మొదలగు అనేక ఆధారాలుండగా మరల ఆధార్‌కార్డును ఎందుకు అనుసంధానం చేయాలి. దీనిని ఆపాలి. ఆధార్‌ను ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేయడం వలన ఇప్పటికే అనేక మంంది పేదలు అర్హులైన వారు ప్రభుత్వ పథకాలు పొందినవి కోల్పోతున్నారు. వారాల తరబడి ఆఫీసు చుట్టూ తిరగాల్సిన దుస్థితి వున్నది. ఆధార్‌ను ఏస్థాయిలో వినియోగించాలన్నది. దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో విచారణలో వుండగా ప్రభుత్వాలు ,ఎన్నికల కమీషను ఓటరు కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేయడం సరికాదు దీనిని వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

జిల్లా అధికారిగా ఎన్నికల కమీషన్ మరియు ప్రభుత్వ దృష్టికి ఈవిషయాన్ని తీసుకువెళ్ళి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నాము.

## ఘనంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146 వ జయంతి వేడుకలు

ములగాడ (విజయభాను న్యూస్) : 58 వ వార్డు పరిధి జి.వి.యం.సి హైస్కూల్ శ్రీహరిపురం లో ఆజాదీ కా అమృత్ మహొత్సవ్ లో భాగంగా 2-మంగళవారం స్వతంత్రసామరయోధుడు , జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు ఎం.వి.లక్మణ మాట్లాడుతూ 1921ఎరుపు ,ఆకుపచ్చ రంగుతో తయారైన జెండా 1931,1947 లో తగు మార్పులు జరిపి కాషాయం ,తెలుపు, ఆకుపచ్చ తో పాటు అశోక చక్రము తో రూపుదిద్దించిన రూపకర్త పింగళి వెంకయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమములో పద్మజ, ఎంఎస్ ప్రకాష్, సుధారాణి, నూకరాజు,రవి, రవీంద్ర, పుష్పలత, మనోహర్, మొదలగు ఉపాధ్యాయ , ఉపాద్యయునిలు ,విధ్యార్దులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## భూ వివాదాల పరిష్కారం కోసం ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలి

ప్రయత్నంకూడా సమాంతరంగా జరగాలి

**సర్వే ప్రక్రియలో నాణ్యత చాలా ముఖ్యం**

వివాదాల పరిష్కారంలో కూడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియ ఉండాలి. సమగ్ర సర్వే సందర్భంగా వచ్చే అప్పీళ్లపై థర్డ్‌పార్టీ పర్యవేక్షణ కూడా ఉండాలి. దీనివల్ల హక్కుదారులకు ఎలాంటి నష్టం చేకూరదు. తప్పులకు పాల్పడే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. థర్డ్‌పార్టీ పర్యవేక్షణ వల్ల పక్షపాతం, వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుంది. సిబ్బందిలో జవాబుదారీతనం కూడా వస్తుంది. ఎవరైనా ఒక వ్యక్తి తమ భూమిలో సర్వేకావాలని దరఖాస్తు చేసుకుంటే.. కచ్చితంగా సర్వే చేయాలి. నిర్ణీత సమయంలోగా సర్వే చేయకుంటే.. సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. దీనికోసం ఒక ఎస్‌ఓపీ రూపొందించాలి. సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్‌ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలి. నెలకు వేయి గ్రామాలను చొప్పున ఇప్పుడు చేస్తున్నామన్న అధికారులు. ఈ లక్ష్యాన్ని పెంచాలని, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో కూడా సర్వేను వేగవంతం చేయాలని సీఎం ఆదేశం. 2023 సెప్టెంబరు నెలాఖరు నాటికి సమగ్ర సర్వేను పూర్తిచేస్తామన్న అధికారులు. సమగ్ర సర్వే ప్రక్రియ సమర్థవంతంగా సాగడానికి ప్రఖ్యాత లీగల్ సంస్థల భాగస్వామ్యాన్ని కూడా తీసుకోవాలని తెలిపిన సీఎం. దీనివల్ల క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయన్న, సర్వే పూర్తయ్యే నాటికి గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సదుపాయం రావాలి. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మంచి ఎస్‌ఓపీలు పాటించాలి. నమూనా డాక్యుమెంట్ పత్రాలను పౌరులకు అందుబాటులో ఉంచాలి. వాటి ఆధారంతో సులభంగా రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలి. అవినీతికి, లంచాలకు ఆస్కారం లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టాలి. ఈ మేరకు రిజిస్ట్రేషన్‌శాఖను ప్రక్షాళన చేయాలి. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో కూడా ఏసీబీ నంబర్ స్పష్టంగా కనిపించేలా పోస్టర్, హోర్డింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు

ఈ సమీక్షా సమావేశంలో ఎనర్జీ, అటవీ పర్యావరణం, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లాం, సీఎస్ సమీర్ శర్మ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్దార్ధ జైన్, సీసీఎల్‌ఏ కార్యదర్శి అహ్మద్ బాబు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ద్రవ్యోల్బణం నియంత్రణలో కేంద్రం విఫలం

వ్యవధి చర్చలో ఆయన మాట్లాడుతూ ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సిన బాధ్యత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఉంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో అటు ప్రభుత్వం ఇటు ఆర్బీఐ ఎందుకు విఫలమైందని ఆయన ప్రశ్నించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా ద్రవ్యోల్బణం 6 శాతం పైబడే ఉంటుందని ఆర్బీఐ ప్రకటించడం గమనార్హమని అన్నారు. పరాయి దేశాల్లో ద్రవ్యోల్బణం రేటుతో పోల్చుకొని మనం మెరుగైన స్థితిలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం సరికాదని అన్నారు. ద్రవ్యోల్బణం అనేది చట్టబద్దత లేని పన్నులు వడ్డింపు వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరకమైన వడ్డింపులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 38ని ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు.

వివిధ వర్గాల ప్రజలు, ప్రాంతాల మధ్య ఆర్థిక అసమానతలు రూపుమాపి, సామాజిక అంతరాలు తొలగించడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత. కానీ ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విజయసాయి రెడ్డి అన్నారు. కొందరు సభ్యులు పేర్కొన్నట్లు హోల్ సేల్ ధర సూచికతో పోలుస్తూ ద్రవ్యోల్బణం 15.1% ఉందని చెప్పడం సరికాదు, కొనుగోలు ధర సూచికతో పోల్చడమే సరైన పద్దతి. ఆవిధంగా చూస్తే ప్రస్తుతం ద్రవ్యోల్బణం 7.1 % మాత్రమే ఉంది. యూపీఏ హయాంలో చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ద్రవ్యోల్బణం 10.4% ఉందని ఆయన గుర్తు చేశారు.

**ధరల పెరుగుదలతో సామాన్యుడిపై భారం.......**

నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల సమాన్యుడిపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. 2000 సంవత్సరంలో 1 లక్ష రూపాయలు ప్రస్తుతం 27 వేలకు సమానమని అన్నారు. దేశంలో ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కాబట్టి ఆ మేరకు తగిన చర్యలు చేపట్టి ధరల పెరుగుదలను అదుపు చేయాలని ఆయన సూచించారు.

పన్నుల ద్వారా వచ్చే ఆదాయం (సెంట్రల్ గ్రాస్ టాక్స్ రెవెన్యూ)లో ఆంధ్రప్రదేశ్‌కు నిర్ణయించిన వాటా మేరకు కేంద్రం చెల్లించనందున గడిచిన ఏడేళ్ళలో రాష్ట్రం 46 వేల కోట్లు నష్టపోయిందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. పన్నుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం వలన దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి 11 లక్షల 26 వేల కోట్లు నష్టపోయాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ఆదాయాన్నిలూటీ చేసిందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించినట్లు సెంట్రల్ గ్రాస్ టాక్స్ రెవెన్యూలో రాష్ట్రాలకు 41 శాతం వాటా ఇవ్వడం లేదని, కేవలం 31 నుంచి 32 శాతం వాటా మాత్రమే చెల్లిస్తోందని అన్నారు. సెస్, సర్ చార్జీలను ఎడాపెడా విధిస్తూ కేంద్రం రాష్ట్రాలను లూటీ చేస్తుందని అన్నారు.

**వలస కూలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి....**

కోవిడ్ మహమ్మారి కారణంగా వలస కూలీలు వారి స్వస్థలాలకు తిరిగి వెళ్లిపోయారని, వారికి ఉపాధి కల్పించడం ఉద్యోగ భద్రత ఇవ్వడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని పెంచవచ్చు. 2022 జనవరి- మార్చి మధ్యలో 47.3% గా ఉన్న లేబర్ భాగస్వామ్యం ఒక్క మార్చి నెలలోనే 39.5% కి పడిపోయింది. 3.8 లక్షల మంది శ్రామికులు ఉపాధి కోల్పోయారు. ఆయిల్, బొగ్గు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గత 7 ఏళ్ళలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక ధరలను నమోదు చేశాయని అన్నారు. అదే సమయంలో దేశీయంగా బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పడిపోయిందని అన్నారు.

**చిన్న పొదుపు స్కీములపై వడ్డీ రేట్లు పెంచాలి....**

కేంద్ర ప్రభుత్వ 10 సంవత్సరాల బాండ్లపై వడ్డీ రేట్లు 6.4% నుంచి 7.46%కి పెంచినట్లుగానే చిన్న పొదుపు స్కీములు, పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, వయోవృద్ధులు పొదుపు పథకాలపై కూడా వడ్డీ రేట్లు పెంచడం ద్వారా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు చేయూతనిచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగదు లభ్యత పెరుగుతుందన్నారు.

**తిరుమల దేవదేవుడిపై కూడా జీఎస్టీనా?**

తిరుమల తిరుపతి దేవస్థానంలోని వెంకటేశ్వరస్వామి కూడా జీఎస్టీకి అతీతులు కారంటూ విజయసాయి రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికార బీజేపీకి చెందిన పలువురు మంత్రులు, నాయకులు తిరుమలలోని శ్రీవారిని దర్శించుకుని ఆయన కృపాకటాక్షాలు పొందుతున్నా ఆయనకు మాత్రం ప్రభుత్వం జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వలేదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించాలని కోరుతూ ప్రభుత్వానికి పదేపదే చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెట్టారని ఆయన అన్నారు.

## అచ్యుతాపురం సెజ్‌లో మళ్లీ విషవాయువు కలకలం...

గురయ్యారు. వాంతులు, వికారంతో స్పృహ తప్పి పడిపోయారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలోనే కొందరికి ప్రథమచికిత్స అందించారు. మరి కొందరని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మే నెల మొదటి వారంలో కూడా ఇదే ఫ్యాక్టరీలో రసాయన వాయువు లీకై పెద్ద సంఖ్యలో మహిళలు అస్వస్థతకు గురయ్యారు. సీడ్స్ దుస్తుల కంపెనీ, సమీపంలోని పోరస్ లాబ్స్‌ను దాదాపు వారం రోజుల పాటు మూసివేసి ప్రభుత్వ యంత్రాంగం విచారణ జరిపింది. హైదరాబాద్‌లోని ఐఐసీటీ సహా ఇతర అధికారులతో రసాయన వాయువు లీకేజీపై నివేదికలు తీసుకున్న ప్రభుత్వం వాటిని ఇప్పటి వరకు బహిర్గతం చేయకపోవడం గమనార్హం.

**CHANGE OF NAME**

I, PAILA KASI NAIDU (old name) S/o. PYLA APPALA SWAMY, address. D.No. 2-49, Koppalla Veedhi MAKKUVA MANDALAM KONDAREJERU VILLAGE KASIPATNAM VIZIANAGARAM. Have changed my name as PYLA KASI NAIDU (New name).

# రావాడలో 19 నూతన పెన్షన్లు పంపిణీ
## ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ బంధం హాజరు

పరవాడ : పరవాడ మండలం రావాడ పంచాయతీలో నూతనంగా మంజూరైన 19 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు హజరై అయన చేతులు మీదగా పంపిణీ చేసారు.. అనంతరము వైస్ ఎంపీపీ బంధం మాట్లాడుతూ ఇచ్చిన మాట నెరవేర్చడంలో సీఎం జగన్ కి ఎవరు సాటి లేరన్నారు ప్రతి ఇంట్లో పెద్దకొడుకు లా వ్యవహరిస్తున్నారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు , పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు , వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కావలి వాసు , రావాడ సెక్రటరీ అనురాధ , రావాడ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ స్వాతి కుమారి ,వాలంటీర్లు , ఎన్ సన్యాసి నాయుడు , వార్డు మెంబర్లు మొల్లి వెంకట్ , ఎస్ కే ఆలీ , మోటూరు చిన్న సత్య రావు, బి.ప్రకాష్ తథితర్లు పాల్గొన్నారు.



# జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర సమరయోధుడు
## పింగళి వెంకయ్యకు 'భారతరత్న' ఇవ్వాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): 393 అడుగుల.. భారీ జాతీయ పతాకంతో.. వివేకానంద సంస్థ ర్యాలీ.. జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర సమర యోధుడు పింగళి వెంకయ్యకు..''భారతరత్న'' ఇవ్వాలని, పార్లమెంట్లో ఆయన శిలా విగ్రహం ఏర్పాటు చేయాలని..ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. పింగళి వెంకయ్య.. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు.. వందేమాతరం, హెూమ్ రూల్, ఆంధ్ర ఉద్యమాల్లో.. పింగళి వెంకయ్య ముఖ్య భూమిక పోషించారని.. గుర్తు చేశారు. విశాఖ పాత నగరంలో ఉన్న వివేకానంద సంస్థలో.. పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. 393 అడుగుల భారీ జాతీయ పతాకంతో పాత నగరంలో ర్యాలీ నిర్వహించారు.. "వందే మాతరం".." భారతమాతాకీ జై" నినాదాలతో పాతనగరం మార్మోగిపోయింది.. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేదలకు, వలస కార్మికులకు భోజనాలు పంపిణీ చేశారు. రౌండ్ టేబుల్ సేవా సంస్థ చైర్మన్ మక్సూద్ అహ్మద్, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, బండారు గణపతి స్వామి వాసుపల్లి భానోజీరావు, అల్లు మల్లు సోంబాబు, దూడ రాజు, శ్రీరామ్, మహిళా సభ్యులు పాల్గొన్నారు..

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**E.P.13/2021 IN O.S.184/2018**

Between:
Parameswari Steel Profiles,rep. by its Managing Partner
Sri Kancherla Ganesh ...Plaintiff/Dhr
And:
Amrit Iron & Steel, rep. by its Proprietor Sri A.Vijay Saradhi ...Defendant/Jdr

**NOTICE**

Amrit Iron & Steel, rep. by its Proprietor
Sri A.Vijay Saradhi,Hindu,aged 54 years,
Residing at Plot No.35, Green Industrial Centre,
Gambheeram,Visakhapatnam-63.

Please take notice that the Plaintiff/DHR filed the above E.P.13/2021 in the above court. The same is stands posted to **30-08-2022** for your appearance on which date,you are required to appear before the above said Hon'ble court either in person or through your advocate on the above said date at **10.30 AM** failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

(BY ORDER)

Visakhapatnam,

**M.KRISHNA**
**B.A.REDDY**
**Advocates**
**D.No.2-28,Rajeevnagar,**
**Old Dairy Farm Post,**
**Visakhapatnam-40.**

**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**OS 214/2021**

**Between:**
**Sri Batchu Brahmaiah ... Plaintiff**
**and**
**1. Kadimisetty Chinnammalu**
**2. V.Venkata Giri ... Defendants**

**NOTICE**

To
V.Venkata Giri, S/o Venkata Sesha Rao, Hindu,
aged 45 years, Business,R/o D.No. 50-94-30/2, Santhipuram area, Gurudwara junction, Visakhapatnam- 530016
... Defendant No.2

***

Please take notice that the plaintiff filed the above suit against you and the other defendant seeking injunction in respect of the schedule property. You are hereby informed that you shall attend the Hon'ble court of the I Additional Junior Civil Judge, Visakhapatnam on **18-08-2022 at 10.30 am** sharp either personally or through an advocate to submit your answer. Otherwise, the court will pass necessary orders against you and in your absence.

(By order of the court)
B.V.RAMANJANEYA RAO
Advocate for the Plaintiff

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A. 32/2021 in OS 214/2021

Between:
Sri Batchu Brahmaiah Petitioner/ Plaintiff
and
1. Kadimisetty Chinnammalu
2. V.Venkata Giri ..Respondents/Defendants

**NOTICE**

To
V.Venkata Giri, S/o Venkata Sesha Rao, Hindu,
aged 45 years, Business,R/o D.No. 50-94-30/2,
Santhipuram area, Gurudwara junction,
Visakhapatnam-530016. ... Respondent No.2

***

Please take notice that the above plaintiff filed the above suit against you and the other defendant along with the above IA seeking temporary injunction inrespect of the schedule property. You are hereby informed that you shall attendthe Hon'ble court of the I Additional Junior Civil Judge, Visakhapatnam on**18-08-2022 at 10.30 am** sharp either personally or through an advocate to submityour answer. Otherwise, the court will pass necessary orders against you and inyour absence.

(By order of the court)
B.V.RAMANJANEYA RAO
Advocate for the Petitioner/ plaintiff

# విద్యార్థులకు హిందీ సర్టిఫికెట్స్ పంపిణీ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్ లో మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146 వ జయంతి నీ పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో పతాకావిష్కరణ మూడవ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ చేతుల మీదుగా ఇంటింటికి జెండా కార్యక్రమాన్ని ప్రారంభం చేసారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన మన పర్యావరణం మన బాధ్యత పెయింటింగ్ అండ్ డ్రాయింగ్ ఎగ్జిబిషన్లో ప్రారంభించి విద్యార్థులచే గీయబడిన పెయింటింగ్స్ ని డ్రాయింగ్స్ ని తిలకించారు. ముఖ్య అతిథిగా స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి విద్యార్థులకు హిందీ పరిచయ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ పుస్తకాల కొనుగోలుకు మరియు సీజ్ నిమిత్తం కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ లో ఉన్న లైబ్రరీ ని ఉపయోగించు కోవాలని మంచి పుస్తకం మంచి స్నేహితుడని ప్రతి ఒక్కరిలో టాలెంట్స్ ఉంటా యని లక్ష్యంతో పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధ్యమేనని అన్నారు. పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.గంట అప్పలకొండ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మనం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేసి క్లాత్ సంచులను వాడాలని సూచించారు ఘంటా నూకరాజు మాట్లాడుతూ జాతీయ భాష హిందీ నేర్చుకొనుట ద్వారా దేశంలో ఎక్కడైనా ఉద్యోగం సంపాదించుకో గలమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ హిందీ ప్రేమి మండల అధ్యక్షులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె ఎస్ ఆర్ కృష్ణ రావు హిందీ భాష యొక్క ఆవశ్యకతను తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీ దేవి విద్యార్థులు అందరూ ఈ ఉచిత శిక్షణ తరగతులను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు అందరూ కలిసి త్రివర్ణ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.

# ఊట కాలువలో పూడిక తొలగించాలి
## - నీరు దిగే మార్గం లేక కుళ్ళు పోయిన వరిచేలు - ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



తాళ్లరేవు (విజయభాను న్యూస్) : పంట చేలో నీరు దిగే ఊట కాలువ పరిస్థితి అధ్వానంగా తయారయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాళ్ళరేవు మండలం సుంకర పాలెం, ఉప్పంగల, ఇంజరం వ్యవసాయ ఆయకట్టు పరిధిలో గల పంట భూములు కి సంబంధించిన ఊట కాలవ నుండి నీరు దిగకపోవడం వల్ల తమ వరి చేలు మొత్తం పాడైపోయాయని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడుతూ ఊట కాలవ పరిస్థితి అధ్వానంగా ఉందని, ఎక్కడికక్కడ పూడికతో నిండిపోయి అడవిని తలపిస్తుందని పేర్కొన్నారు. సుంకరపాలెం జాతీయ రహదారిపై వంతెన నిర్మాణం సమయంలో కాలవలో అడ్డుగా వేసిన మట్టి పూర్తిగా తొలగించ లేదని రైతులు వాపోయారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా వరి చేలో నీరు నిలిచిపోవడంతో నారుమళ్లు, ఊడ్చిన చేలు పూర్తిగా కుళ్లిపోయి పాడైపోయాయిని, ఊట కాలవలో నీరు దిగే పరిస్థితి లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఈ సమస్యను స్థానిక తాసిల్దార్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళమని, పరిస్థితి మెరుగు పడక పోతే పంటలు పండించే పరిస్థితి రైతులకు లేదని, క్రాప హాలిడే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఊట కాలవలో పేరుకుపోయిన పూడికను తొలగించి తగిన చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా టైటస్



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా, డాక్టర్, గొర్ల టైట స్ ను నియమిస్తున్నట్లు నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ ఫౌండర్ చైర్మన్ ఎం.వి.ఎల్, నాగేశ్వరరావు, నియామక పత్రాన్ని అందజేసి టైట స్ ను ఘనంగా సత్కరించి అభినం దించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ సంస్థ అభివృద్ధి కొరకు పాటు పడతారని వినియోగదారులకు ఎటువంటి సమస్యలు ఉన్న వారి పండగ గెలుస్తానని తెలిపారు తమకు ఈ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఎంపిక చేసిన ఫౌండర్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ ఆర్టిస్ట్ నిర్మాత డాక్టర్ గౌతమ్ రాజ్ హైదరాబాద్, రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ అబ్దుల్ రహమాన్ రాజ్ కుమార్ మొల్లి కమలహాసన్ అంకం పైడియ, తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

**- జూలై 2022 అడ్మిషన్ల గడువు ఆగస్టు 12 వరకు**
**- ఆన్‌లైన్ విధానంలో ఆడ్మిషన్లు**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2022 విద్యా సంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతో పాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాలకోసం గడువును ఆగస్టు 12 వ తారీఖు వరకూ పెంచింది. విశ్వ విద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, మరియు అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ఆగస్టు 12 వరకూ లభిస్తాయి. ఈ విద్యా సంవత్సరానికి గానూ ఇగ్నో అనేక రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను ఇగ్నో అందిస్తోంది. ఈ అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.

https://ignouadmission.samarth.edu.in/

అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువుతేదీ ఆగస్టు 12, 2022. విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది. ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి.

ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థుల కోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

# అరుకులోయ సరబగుడ కాలనిలో ఎఫ్‌విటిఆర్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో
## టైలరింగ్ ట్రేనింగ్ సెంటర్ ప్రారంభం



అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకులోయ (విజయభాను న్యూస్)మండలం లోని పెదాలబుడు పరిధిలోగాలా సరభగుడ హౌస్ కొలని గ్రామంలో బెంగుళూరుకి చెందిన , పంక్షన్, ఒవేషనల్ ట్రైనింగ్ మరియు రిసెర్చ్ సొసైటి ( ఎఫ్. వి .టి.ఆర్. ఎస్ ) వారి ఆధ్వరంలో మంగళవారం టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా అరుకులోయ జడ్ పి టి సి రోషిని మాట్లాడు తూ యువతి యువకులు చక్కగా ట్రైనింగ్ సెంటర్ కి వచ్చి ట్రైనింగ్ సద్వినియోగం చేసుకోవాలనీ తెలియజేశారు.ఈ కార్యక్రమములో ( ఎఫ్.వి.టి.ఆర్ ఎస్. సంస్థ ప్రోగ్రాం కో - ఆపరేటర్ అయిన దీసరి బుద్ద రాజు మరియు ఓకేషనల్ టీచర్ ప్రశాంతి, ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రముఖ కంపెనీలో నియామకాల కోసం అవంతి గ్రూఫ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5న తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. వి. గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా లో 25 కంపెనీలు పాల్గొంటాయనీ,పదవతరగతి నుంచి పి.జి వరకు,ఐటిఐ,బిటెక్,ఫార్మసీ చదువుతున్న వారికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు.ఆసక్తి,అర్హత గలవారు నేరుగా ఇంటర్వ్యూకి హాజరుకావాలని తెలిపారు.**

# 79వ వార్డులో నూతన పెన్షన్లు పంపిణీ



గాజువాక(విజయభాను న్యూస్) : గాజువాక నియోజకవర్గంలో అర్హులైన నూతన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కొత్తగా మంజూరైనా 1279 పెన్షలను జీవీఎంసీ 74 వ వార్డు పరిధి స్థానిక టి ఎన్ ఆర్ కళ్యాణమండపంలో మంగళవారం ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రామిస్తున్నారని అన్నారు. రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతున్న జగన్మోహన్ రెడ్డిపైనా ప్రభుత్వం పైన ప్రతిపక్ష పార్టీ నాయకులు విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, జోనల్ కమిషనర్ పి సింహాచలం, డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, వివిధ వార్డుల కార్పొరేటర్లు బొడ్డు నరసింహపాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, రాజాన రామారావు, చందు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్ ఇల్లపు వరలక్ష్మి, వివిధ వార్డుల ఇంచార్జ్ లు దొడ్డి రమణ, ధర్మాల శ్రీనివాసరావు, మంత్రి శంకరనారాయణ, మార్టుపూడి పరదేశి, కోమటి శ్రీనివాస్, మంత్రి మంజుల, జుత్తు లక్ష్మి, గొందేశీ శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి ), ఇల్లపు ప్రసాద్, జీవీఎంసీ అధికారులు ఏపిడి సంతోష్, సిఓ సూర్య నారాయణ, ఇతర విభాగల అధికారులు, పలు వార్డుల సచివాలయం సిబ్బంది, ఆర్ పిలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మూఢత్వంపై ఆధ్యాత్మిక ఖడ్గం

ఉన్నతవిద్య గురించి, ఉన్నత ఉద్యోగాల గురించి, గొప్ప గొప్ప శాస్త్రీయ ఆవిష్కరణల గురించి, ఆర్థిక వ్యవస్థ పరుగు గురించి మాట్లాడుకోవాల్సిన ఆధునిక కాలమిది. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కారణంగా.. ఇటువంటివన్నీ పక్కనపోయి మతం గురించి చర్చించుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. హింస, విబేధాలు, అసహనం- ఇవే మతం తాలూకు ఘనమైన చిహ్నాలుగా పాలకులు ప్రజల మీద ఒక భావజాలాన్ని రుద్దుతున్న సమయంలో.. అసలు హిందూ మతం అంటే ఏమిటో, వందలు, వేల ఏండ్లలో ఈ మతాన్ని సుసంపన్నం చేసిన మహనీయులు చేసిన బోధనలేమిటో తెలుసుకోవాల్సిన అవసరం మన ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే, కర్ణాటకకు చెందిన ముకుందరావు 'ఇండియాస్ గ్రేటెస్ట్ మైండ్స్' పేరుతో రాసిన పుస్తకం పలువురిలో ఆసక్తిని కలిగిస్తున్నది. ఈ పుస్తకంలోని ముఖ్యాశాలు..

షిర్డీ సాయిబాబా (1838-1918) చనిపోయిన వంద ఏండ్ల తర్వాత కూడా ప్రజల చేత గొప్ప మహిమాన్విత సాధువుగా పూజింపబడుతున్నాడు. కోట్లాది మంది హిందువులు, ముస్లింలు అతన్ని పూజిస్తారు. సాయిబాబా హిందూ దంపతులకు పుట్టి ఒక ఫకీర్ వద్ద పెరిగి పెద్దయ్యాడు. సనాతనం పేరుతో కొనసాగే మూఢాచారాలను, హిందు-ముస్లింల మధ్య విభేదాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. హైందవం, ఇస్లాం రెండు మతాల సారమూ ప్రేమ, సేవ, స్వేచ్ఛనేనని సాయిబాబా ప్రబోధించారు.

హిందూ, ముస్లింల చేత నేటికీ సమానంగా గౌరవింపబతున్న వ్యక్తి కబీర్ (1398-1448/55). కబీర్ చేనేత పని చేసే ముస్లిం కుటుంబంలో జన్మించటమో లేక వారి చేత దత్తత తీసుకోబడటమో జరిగిందని చరిత్రకారుల అంచనా. అందువల్ల ఆయనకు ఇస్లాంపై పరిపూర్ణ అవగాహన ఉండేది. అలాగే అతని బోధనలు, పద్యాలను బట్టి అతనికి హిందూ పురాణ ఇతిహాసాలపైనా, హిందూ తాత్విక సిద్ధాంతాలపైనా అపార జ్ఞానం, పట్టు ఉన్నదని అర్థమవుతుంది. హిందూ, ఇస్లాం మతాల్లో ఉన్న ఛాందసవాదాన్ని, మూఢనమ్మకాలను కబీర్ తీవ్రంగా దునుమాడారు.

చాలామంది భావించినట్లుగా భారతీయ ఆధ్యాత్మికత అనేది కేవలం బ్రాహ్మనీయ నమ్మకాలు, చర్చలు, వివాదాలు, సంస్కృత సాహిత్యం, ఉపనిషత్తులు, భగవద్గీత, కులవ్యవస్థ మాత్రమే కాదు. దానికన్నా విస్తృతమైనది ఇంకా ఎంతో ఉంది. నిజానికి, ముకుందరావు అంచనా ప్రకారం, మన దేశంలో వివిధ కాలాల్లో వచ్చిన వైదిక సంప్రదాయపు ఆధ్మాత్మిక వాదాలు, సిద్ధాంతాలకన్నా వైదికేతర సంప్రదాయం నుంచి వచ్చిన ఆధ్మాత్మిక వాదాలు, సిద్ధాంతాలే చాలా ఎక్కువ. ఇవి వేద సంప్రదాయ ఆచరణను తీవ్రంగా వ్యతిరేకించాయి. పుట్టుకతో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనేటువంటి కులవ్యవస్థను ఇవి ఖండించాయి. మనుష్యులంతా సమానమన్న విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఇవి బోధించాయి. దీంట్లోభాగంగానే ఈ సంప్రదాయానికి చెందిన ఎంతోమంది ఆధ్యాత్మిక వేత్తలు తమ బోధనల ద్వారా హిందూ-ముస్లింల మధ్య ఐక్యత, సఖ్యత పెంచటానికి అవిరళ కృషి చేశారు. కాబట్టి, ఏదో ఒక సిద్ధాంతాన్ని చూపెట్టి ఇదే భారతీయ తత్వశాస్త్రం అని అనలేము. ఇంకా చెప్పాలంటే, భారతీయ తత్వశాస్త్రాన్ని బహుళ రీతుల్లో అర్థం చేసుకోవాలి. దాంట్లో హిందూ, బౌద్ధం, జైనం, సిక్కు మాత్రమే కాదు, క్రైస్తవం, ఇస్లాం కూడా కలగలిసి ఉన్నాయి. ఇటువంటి మహత్తర తాత్విక, ఆధ్యాత్మిక చరిత్ర ఉన్న భారతదేశంలో నేడు.. ఈ విషయం చెప్పటం కూడా దైవదూషణగా భావించే పరిస్థితులు వచ్చాయి.

క్రీస్తుశకం 100-200 మధ్య జీవించిన సరహపాద.. సన్యాసం పేర సర్వం త్యజించాలనే దాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. దిగంబరత్వమే ముక్తికి మార్గమైతే దానికి కుక్కలు, నక్కలకే ఎక్కువ అర్హత ఉంటుందన్నాడు. వేదాలతోపాటు తన కాలంలో ఆధిపత్యంలో ఉన్న వాదాలన్నింటినీ ఆయన తర్కబద్ధంగా సవాల్ చేశాడు. ఆ తర్వాత కాలంలో ఆయన మహాసిద్ధగా ప్రసిద్ధి పొందాడు.

అభినవ గుప్త (క్రీ.శ.950-1016): శైవ సంప్రదాయానికి చెందిన గొప్ప తత్వవేత్త. అతడిని భూమి మీద అవతరించిన భైరవుడి అవతారంగా ఆయన అనుయాయులు భావించారు. భారతదేశంలో జన్మించిన అతిగొప్ప తత్వవేత్తలు, యోగులు, రచయితలు, మార్గనిర్దేశకుల్లో అభినవ గుప్త ఒకరు. ఆధ్మాత్మిక సాధనకు పరిశుద్ధ హృదయాన్ని మించినది లేదని, ఆ వ్యక్తి సాధువా, గృహస్థుడా, బ్రాహ్మణుడా, అంటరానివ్యక్తా అన్నది అసలు విషయమే కాదని బోధించారు ఆయన. నాటి కాలంలో ఇది ఒక విప్లవాత్మక సిద్ధాంతం.

## సమైక్య స్ఫూర్తిగా యువతలో దేశభక్తి పెంపొందించండి

*- సమైక్య ఉద్యమ నేత ఆడారి కి జీయర్ స్వామి ఆశీర్వచనపూర్వక అభినందనలు*



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : సమైక్య ఉద్యమ సమయంలో ఎందరిలోనో చైతన్యం కల్గించారని, అదే స్ఫూర్తిగా నేడు యువతలో దేశ భక్తి ని పెంపొంచే కార్యక్రమాలను నిర్వహిం చాలని పరమహంస పరివ్రాజకులు, ఆధ్యాత్మిక వేత్త త్రిదండి దేవనాధా జీయర్ స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నం - భీమిలి బీచ్ రోడ్ లోని వారిజ ఆశ్రమం (చిన్న జీయర్ స్వామి వారి వేదపాఠశాల) లో చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్న దేవనాధా జీయర్ స్వామి ని ఆడారి కిషోర్ దర్శించుకున్నారు. సమైక్యాంధ్ర ఉద్యమాలతో పాటు, సామాజిక పరమైన అందాలపై ఉద్యమాలు చేయడంతో పాటు, ప్రజల్లో చైతన్యం కల్గించే కార్యక్రమాలను నిర్వహిస్తున్న యువజన సంఘాల నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ కు పరమహంస పరివ్రాజకులు, ఆధ్యాత్మిక వేత్త త్రిదండి దేవనాధా జీయర్ స్వామి ఆశీర్వచన పూర్వక అభినందనలు అందించారు.

ఈ సందర్భంగా ఆడారి కిశోర్ చేసిన 400 రోజుల అవిశ్రాంత స్వచ్ఛ భారత్ కార్యక్రమం, 69 మందితో ఒకే రోజు నేత్రదానం అంగీకార పత్ర సేకరణ, రాష్ట్రం విడిపోకూడదు అని ఏకబికిన రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించిన యువకుల చైతన్య యాత్రలు, విద్యార్థి దశ నుంచి చేపట్టిన ఉద్యమాలను గురించి తెలిసి, స్వామిజి ఉద్యమ స్ఫూర్తి ని అభినందించారు.

ప్రస్తుతం భారత దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న తరుణంలో దేశ వ్యాప్తంగా ఆజాది కి అమృత్ మహెూత్సవాలు జరుగుతున్నాయని, వీటిల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరి లోనూ దేశం పట్ల అభిమానం, భక్తి, గౌరవం ఉండడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడుతారన్నారు.

దీనిలో భాగంగానే తాము చాతుర్మాస్య దీక్ష లో ఉన్నప్పడికి, యువతలో దేశ భక్తి - విద్యా శక్తి పెంపొందించే విధంగా అవగాహన సదస్సులు విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఇదే అంశం పై విద్యార్థులతో ముఖాముఖీ కూడా ఉండవచ్చున్నారు.

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులపై సీఐ చేయి చేసుకోవడం దుర్మార్గం

**- సీఐటీయూ ఖండన**




కంచరపాలెం(విజయభాను న్యూస్): ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులపై కంచరపాలెం సి ఐ కృష్ణారావు చేయి చేసుకోవడం పై సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్ తీవ్రంగా ఖండించారు. సీఐ పై కఠిన చర్యలు తీసుకోవాలని పై అధికారులను డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల, హాస్టల్ సమస్యలపైన ఎస్ఎఫ్ఐ ఇచ్చిన చలో కలెక్టరేట్ పిలుపు పై నాయకుల ఇళ్లకు వెళ్లి అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం దుర్మాం మన్నారు. ఎస్ఎఫ్ఐ ఏయూ కార్యదర్శి అజయ్ డివైఎఫ్ఐ నగర నాయకులు సురేష్ లను ఉదయం ఐదు గంటలకే వారి ఇళ్ల కెళ్ళిఅరెస్టులు చేసినప్పుడు మంచినీరు ఇవ్వకుండా, బాత్రూంకి సైతం వెళ్లనివ్వకుండా నిర్బంధించి ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగితే వారిపై దుర్భాషలాడి గాయపడేలా సీఐ కొట్టారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కు వుంది. నిరసనలలో తెలియజేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు.

నాయకులపైనే చేయి చేసుకున్న సీఐ సాధారణ ప్రజల పైన కూడా దురుసుగా ప్రవర్తించే అవకాశం ఉందని అన్నారు.

తక్షణమే సిఐ పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు నిలిపివేయాలని, నాయకులకు క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు.ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు.

## మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

శ్రీకాకుళం : మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. మంగళవారం కేంద్రీయ విద్యాలయం వార్షిక సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. తొలుత గత సంవత్సరంలో నిర్దేశించిన పనుల నిర్వహణపై సమీక్షించారు. ఆర్థిక పరమైన కొనుగోళ్లు నిర్వహించ క పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ జామ్ ద్వారా చేపట్టాలని ఆదేశించారు.

త్రాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసిన ఎందుకు ఏర్పాటు చేయలేదు అని ప్రిన్సిపల్ కి వివరణ కోరగా ప్రిన్సిపల్ ఆర్. ఓ ప్లాంట్ నిర్మాణం నిమిత్తం ఆర్.డబల్యు ఎస్, ఇ.ఇ కి లేఖ పంపడం జరిగిందన్నారు. తదుపరి ఏటువంటి చర్యలు చేపట్టకుండా ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.

## టోకురు పంచాయతీ సర్పంచ్ కిల్లో మోస్య ఆధ్వ ర్యంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ



అనంతగిరి (విజయభాను న్యూస్) : మంగళవారం టోకురు పంచాయతీ గ్రామ సచివాల యంలో లబ్ధిదారులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు ఇప్పటికీ పూర్తి స్థాయిలో పట్టాలు మంజూరు చెయలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగులో ఉన్న భూములకు సర్వే నిర్వహించి అందరికీ పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ రామన్న మాజీ సర్పంచ్ సారా దొన్ను విఆర్ఎలు కొరుబారికి అమ్మలు సార రాజు సచివాలయ సిబ్బంది త్రినాథ్ జగన్ శివ శంకర్ వాలంటిర్లు ఆర్ఓఎఫ్ఆర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

| మాసం : శ్రావణ; తిథి: షష్ఠి రా.1.51; హస్త సా.4.07; రా.వ.12.05ల 1.40. | బుధవారం 03-08-2022 |
|---|---|

**a మేషం :** పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.

**b వృషభం :** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.

**c మిథునం :**బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.

**d కర్కాటకం:**వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.

**e సింహం :**విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి.

**f కన్య :** పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

**g తుల :** ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.

**h వృశ్చికం :** పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

**i ధనుస్సు :**రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులకు, ప్రముఖులకు శుభాకాంక్షలు అందజేస్తారు. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, రంగాల్లో వారికి ఒత్తిడి తప్పదు.

**j మకరం :**ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే.

**k కుంభం :** విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

**L మీనం :** విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉపాధ్యాయులు పైఅధికారులతో సంభాషించి నపుడు మెళకువ అవసరం.

## ఐ.హెచ్.ఆర్.ఏ.ఐ సభ్యత్వాన్ని స్వీకరించిన విశ్రాంత న్యాయమూర్తి బొడ్డేపల్లి రామారావు




మాధవధార (విజయభాను న్యూస్): విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బొడ్డేపల్లి రామారావు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం (ఐ.హెచ్.ఆర్.ఏ.ఐ)శాశ్వత సభ్యత్వా నికి దరఖాస్తు చేసుకున్నారని సగర్వంగా తెలియజేస్తున్నాం. చిరకాలంగా సంస్థ కు మార్గదర్శకులుగా కొనసాగుతున్న జస్టిస్ రామారావు సంస్థ శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించటానికి రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహన్‌రావు అభ్యర్థన మేరకు అంగీకరించి నందుకు వారికి సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా మనిడబ్ల్యూ కేజీ ప్రెసిడెంట్ - ఏపీ డాక్టర్ సనపల రవీంద్ర భరత్ తెలియజేశారు. జస్టిస్ రామారావు ని మన సంస్థలో సభ్యత్వాన్ని స్వీకరించడానికి కీలకపాత్ర వహించి స్వయంగా రాష్ట్ర కార్యా లయానికి తోడుకొని వచ్చిన రాష్ట్ర కార్యదర్శి సనపల అన్నాజీ రావు కి రాష్ట్ర కార్యవర్గం ప్రత్యేక అభినందనలు తెలియజేస్తుంది.రాష్ట్ర కార్యాలయానికి స్వయంగా విచ్చేసి దరఖాస్తును పూర్తి చేసి రాష్ట్ర అధ్యక్షులకు "జస్టిస్ రామారావు" అందించడం జరిగినది.

## సీఎం జగన్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం



పూర్ణమార్కెట్ (విజయభాను న్యూస్): ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బడుగు బలహీన వర్గాల కు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా అవ్వ తాత కళ్ళల్లో ఆనందం చూసేందుకు వికలాంగులకు వెన్నుదన్నుగా నిలబడేందుకు వితంత్, ఒంటరి మహిళలకు ఒక అన్నదమ్ముల వలె ప్రతి ఒక్కరికి కూడా ఆర్థికంగా చేయూతనివ్వాలని మంగళ వారం దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో సుమారు 1880 పెన్షన్లు పాత పెన్షన్లు ఇస్తున్నప్పటికీ కూడా ఇంకా నూతనంగా వార్డు పరిధిలో సుమారు 200 మందికి కొత్త పెన్షన్ మంజూరు చేస్తూ వారందరినీ కూడా ఆర్థికంగా స్వసక్తిగా వాళ్ల కాళ్లపై వాళ్ళని నిలబడే విధంగా జగన్మోహన్ రెడ్డి గారు వారందరికీ ఆశీర్వదించి పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథి మన పేదల ప్రజాప్రతినిధి స్థానిక 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ మల్లి బాబు ధర్మకర్తలు భత్తి మంగరాజు, వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్, 35 వ వార్డు మైనార్టీ నాయకులు జహంగీర్, వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా పాల్గొన్నారు.

# పంచకర్ల రీ ఎంట్రీతో గుండెల్లో గుబులు

- అయన ఏపార్టీలో ఉన్నారు అంటూ అన్నంరెడ్డి ఏద్దేవా
- సీఎం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల







పరవాడ (విజయభాను న్యూస్) : మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అంటే తెలియని వ్యక్తి ఎవ్వరు ఉండరు అనడంలో ఎటువంటి సందేహం లేదు..కార్యకర్త నుండి నాయకుడు వరుకు నమ్మితే నిలబడే స్టార్ గా పంచకర్ల రమేష్ బాబును పిలు స్తారు అనేది జగమరీగిన సత్యం..పెందుర్తి నియోజకవర్గం నుండి మొట్ట మొదటి సారిగా ప్రజారాజ్యం పార్టీ నుండి పోటీ చేసి గెలిపొందారు. తదనంతరము 2014 ఎన్నికల్లో యలమంచిలి నియోజకవరర్గంలో పోటీచేసి గెలి పొందారు. 2019ఎన్నికల్లో పోటీ చేసి ఒటమి పాలైయ్యారు. అనంతరము వైసిపిలో చేరిన సంగతీ తెలిసిందే..తను పనిచేసిన ఏనియోజక వర్గంలోనైనా మచ్చలేని చంద్రుడుగా రాజకీయం చేసిన ప్రజా ప్రతినిథి పంచకర్ల రమేష్ బాబు అని చెప్పవచ్చు. పంచకర్ల రమేషష్ బాబుకు అన్ని సామాజికవర్గాలు నుండి అన్ని రాజకీయ పార్టిలు నుండి కార్యకర్తలు, అభిమానులు ఉన్న సంగతీ తెలిసిందే..వైసిపిలో చేరినప్పటి నుండి పంచకర్ల నిశ్మబ్దంగా ఉన్నారు..వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏనియోజక వర్గం నుండి పోటీ చేసిన గెలుపు తథ్యమనీ పంచకర్ల రమేష్ బాబు అభిమానులు లోతట్టుమాట..ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తాను అన్న మాట బయట పెట్టకుండాతనదైనా శైలిలో చాప కిందనీరులా తన పని తాను చేసు కుంటూ పోవడం పంచకర్లకే దక్కితుంది. ఇటీవలే పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో గతంలో కరోనాతో చనిపోయిన కుటుంబాలును పరామర్శించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పరవాడ మండల ప్రజలు అడుగు అడుగునా మాజీ ఎమ్మెల్యే పంచ కర్ల రమేష్ బాబుకు బ్రహ్మరథం పట్టారు.తోలుత ఇ.బోనంగి పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ బుగిడిరామ గోవిందరావు స్వగ్రహం నందు రమేష్ బాబుకు ఘన స్వాగతం పలికిన సంగతీ తెలిసిందే..

అనంతరము కరోనాతో మృతి చెందిన కుటుంబాలును పరామర్శించి ఒక్కోక్క కుటుంబానికి పదివేలు చొప్పున అర్థిక సహయం అందజేసి నిరుపేదలు పాట్ల మానవత్వం చాటుకున్న గొప్ప సేవాతాత్పరుడు పంచకర్ల రమేష్ బాబు..కరోనా బాధితుల కుటుంబాల పరామర్శ పేరుతో పంచకర్ల చేసిన పర్యటన అయన చూపు పెందుర్తి నియోజకవర్గం వైపు పడింది అని చెప్పడం తప్పలేదు..పెందుర్తి నియోజకవర్గంలో పంచకర్లకు బలమైన కేడర్ ఉంది. అంతే కాకుండా అయనకు సామాజికవర్గం కూడా అయనకు కలిసింది. ఎలాంటి సమాచారం లేకుండా పరవాడ మండలంలో పంచకర్ల పర్యటనకు అన్నిరాజకీయ వర్గాల నాయకులు, కార్యకర్తలు అహ్వానించడం కొసమెరుపు.. అయన ఎక్కడ పనిచేసిన నియోజకవర్గం అభివృద్ధి ఒక కన్ను అయితే మరోక్క కన్ను కార్యకర్తల గా చూసుకుంటూ నియోజకవర్గంలో మంచి స్నేహశీలి, అజాత శత్రువుగా పెరుపొందారు. పెందుర్తి నియోజక వర్గంలో గాని యలమంచిలి నియోజకవర్గంలోని గాని మచ్చలేని చంద్రుడుగా పంచకర్ల రమేష్ బాబు పేరుపొందారు. పెందుర్తి నియోజకవర్గాన్ని వదిలి ఏనిమిది ఏళ్ళు గడిచీన పర్యటనకు విచ్చేసిన పంచకర్లకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరము సిఎంజగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిసారు. ఇటీవలే పెందుర్తిలో కరోనాతో మృతి చెందిన కుటుంబాలును పరామర్శించి తనకు తోచిన అర్థిక సహయం అంథజేసారు..మృతుని కుటుంబ సభ్యులుకు తన ప్రగాడ సానుభూతిని తెలియ పరిచారు. ఎవరుకు ఏకష్టమోచ్చిన నీను ఉన్నాను అంటూ పంచకర్ల భరోసా కల్పించారు..ఇది ఇలా ఉంటే ఇటీవలే స్ధానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కొంత మంది మీడియా మిత్రులుతో మాట్లడుతూ మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఏపార్టిలో ఉన్నారో మాకు అర్థం కావటం లేదు అన్నారు. అయన గతంలో ప్రజారాజ్యంలోని తరువాత కాంగ్రెస్ లోని అనంతరము టిడిపిలోకి వచ్చారు అని ఇప్పుడు వైసిపి తరువాత జనసేన లోకి వెళ్తారు ఏమో అని అన్నారు. దాంట్లో బాగంగా పెందుర్తి నియోజకవర్గం నుండి పాములు కలుపుతున్నారు అన్నారు.మీముఅంతా జగన్ సైనికులు అని అయన జనసైనికుడు అని ఎద్దేవా చేసారు. అన్నంరెడ్డి అదీప్ రాజ్ పంచకర్ల పై చేసిన వ్యాఖ్యలుపైన కొంత మంది పంచకర్ల అభిమానులు స్పందించారు..పంచకర్ల రమేష్ బాబు ఏపార్టిలో ఉన్నారో తెలియడం లేదు అనే దానిపైన పంచకర్ల అభిమానులు స్పందించారు.. ఇటీవలే జరిగిన జివిఎంసి ఎన్నికలుకు పంచకర్ల రమేష్ బాబును గాజువాక నియోజకవర్గ ఇంచార్జిగా అదిష్టానం నియిమించిన సంగతీ గుర్తు చేసారు.

ఇది ఇలా ఉంటే వైసిపి పంచకర్ల పెందుర్తి నియోజకవర్గం పర్యటనకు నియోజకవర్గంలో నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అహ్వానించారు అని స్ధానికులు గుసగుసలు అడుతున్నారు. మీరు పెందుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తే మీము గెలిపించుకొని తీరుతాము అని పెందుర్తి నియోజకవర్గంలో నాయకులు హమీ ఇచ్చినట్టు బోగాట...పంచకర్ల రీ ఏంట్రీతో నియోజకవర్గంలో కొంతమందికి గుబులు మొదలైనట్టే...

ఈసారి పంచకర్ల వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తే గెలుపు తథ్యమనీ అయన అభిమానులు అంచనా వేస్తున్నారు.

వచ్చే ఎన్నికల్లో పంచకర్ల రమేష్ బాబు వైసిపి నుండి పోటీ చేస్తారా లేక వేరే పార్టి నుండి ఫోటీ చేస్తారో వేచి చూడాల్సిందే...

# కార్యదర్శి పంచాయతీకు రారు, ప్రజల గోడు పట్టదు

## మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు



బీజేపీ అనంతగిరి మండలప్రధాన కార్యదర్శి శెట్టి రాజు

అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం అల్లూరి సీతారామ రాజు జిల్లా కోనాపురం పంచాయతీ గల కార్యదర్శి ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు కార్యదర్శి కనీసం వారంనకు ఒక్కసారి కూడా డ్యూటీకి రావడం లేదు కోనాపురం పంచాయతీలో గల 10 గ్రామాలు ఉన్నాయి ఆ గ్రామాలు కూడా పేరు తెలియని ఊరు తెలియని పరిస్థితి ఏర్పడింది అనంతగిరి మండలం లో గల జీనబడు కార్యదర్శి ను దేవి అను ఆమెను కోనా పురం పంచాయతీ ఇన్చార్జిగా వేసారు పంచాయతీలో ఏ సమస్యలు అడిగి తెలుసు కుందామన్న కార్యదర్శి అందుబాటులో ఉండటంలేదు ఇన్చార్జిగా బాధ్యత వలన పలు సమస్యలు స్వాగతిస్తున్నాయి మంచి నీటి సమస్యలు పెన్షన్ సమస్యలు కార్యదర్శి లేకపోవడం వలన ప్రజలు పలు సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది కొనాపురంనకు రెగ్యులర్ కార్యదర్శిని వేయవలసిందిగా ఎంపీడీవో గారిని ప్రజలు కోరుతున్నారు మరియు అనంతగిరి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు డిమాండ్ చేస్తున్నారు అలాగే జీనబాడు నుండి కోనాపురం పంచాయతీ కి వంద కిలోమీటర్లు దూరం ఉంటుంది ఒక . మహిళ ఉద్యోగి ని ఇంతదూరం తిరగడం ఆమె కు కష్టం కోనాపురం గ్రామంలో మంచి నీటి సమస్య చాలా తీవ్ర పరిస్థితిలో ఉంది ఒక్క పైపులైను కూడా సరిగ్గా నీళ్లు రావటం లేదు.

10 గ్రామాల్లో చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి వెంటనే ఎంపీడీవో గారు స్పందించి రెగ్యులర్ కార్యదర్శి పి వేయ వలసిందీగా పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# తల్లిపాలే శిశువుకు ఎంతో శ్రేష్టం

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : శిశువులకు తల్లిపాలే మొదటి టేకా అని మండలంలోని తెనుగుపూడి ఉప సర్పంచ్ కాటిపాము పెదనాయుడు అన్నారు. మంగళవారం ఆ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నాయుడు మాట్లాడుతూ, పుట్టే ప్రతి శిశువు మొదటిగా తల్లిపాలనే ఆరగిస్తారని అదే టీకాల పని చేస్తుందన్నారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది తదితరులు చేతుల మీదగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ తల్లిపాలు వారోత్సవాలు వెంకటరాజపురం అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడి బోధకరాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఫింఛన్లు పంపిణీ



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : జీవిఎంసీ భీమిలి జోన్ 3వ వార్డు ఎగువ పేట సచివాలయంలో కొత్తగా మంజూ రయిన 25 ఫింఛన్లను వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ నూకరాజు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ గంటా అప్పలకొండ నూకరాజు మాట్లా డుతూ ఎవరైనా అర్హత కలిగిన లబ్ధిదారులు ఉంటే పూర్తి సమా చారంతో వారి వారి సచివా లయంలో నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం సంవత్సరంలో రెండుసార్లు జూన్, డిసెంబర్ నెలలో కొత్త ఫించన్లు ఇచ్చుటకు నిర్ణయం తీసుకున్నందున ఇప్పుడు రానివారు డిసెంబర్ నెలలో వచ్చుటకు అవకాశం ఉందని, ఈ అవకాశం అందరూ సద్వి నియోగం చేసుకోవాలని కార్పొరేటర్ గంటా అప్పలకొండ నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రం వద్ద తల్లిపాలు వారోత్సవాలు





**అనంతగిరి (విజయభాను న్యూస్) :** ఆనంతగిరి, సెక్టార్ పరిధిలోగల అనంతగిరి 2 అంగ న్వాడి కేంద్రం వద్ద తల్లిపాలు వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగువశోభ సర్పంచ్ సింహాద్రి అనంతగిరి సర్పంచ్ సోమేల రూతు పాల్గొని మాట్లాడారు తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేష్ఠకరమని ప్రతి ఒక్క తల్లులు ఆరు నెలలు వచ్చేవరకు తమ పిల్లలను తల్లి పాలు ఇచ్చి పెంచాలన్నారు. ఆరు నెలల తర్వాత అంగన్వాడి కేంద్రం వద్ద ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించాలన్నారు ఈ సందర్భంగా అనంతగిరి సెక్టర్ సూపర్ వైజర్ శాంతి ప్రియ మాట్లాడుతూ వైయ స్సార్ సంపూర్ణ పౌష్టికాహారం పథకాన్ని ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిందని దీని ద్వారా గర్భిణీలకు బాలింత లకు ప్రతిరోజు పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రం వద్ద అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లులు వినియోగించుకొని ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే లక్ష్మి సుమిత్ర చిలకమ్మ సరస్వతి అనంతగిరి మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులకు ఘన నివాళి



స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య 146వ జయంతి మరియు నాటక రంగ ప్రముఖుడు రంగమార్తాండ స్వర్గీయ బళ్ళారి రాఘవ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు జిల్లా ఎస్పి ఎం.రవీంద్రనాథ్ బాబు, ఐపీఎస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ శ్రీనివాస్, అడిషనల్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, అంబికా ప్రసాద్, శ్రీ అప్పారావు, నాయక్, ఇన్స్పెక్టర్స్ వెల్ఫేర్, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు కోర్, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యానాంలోని వరద బాధితులకు లైన్స్ క్లబ్ సేవలు



యానాం (విజయభాను న్యూస్): ఓల్డ్ ఏజ్ హెూమ్ వ్యవస్థాపకులు, లైన్స్ క్లబ్ ఫౌండర్ చైర్మన్ మల్లాడి కృష్ణారావు పిలుపుమేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 10 లైన్స్ క్లబ్ లు సంయుక్తంగా సుమారు 5 లక్షల వ్యయంతో యానం లోని వరద బాధితులకు మంగళవారం సేవలు అందించారు.ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాటూరి మంగతాయారు, మాజీ గవర్నర్ బాదం బాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.

ముందుగా యానాం ఓల్డ్ ఏజ్ హెూమ్ లోని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం గురు కృష్ణ పురం, కోన వెంకట్ రత్న నగర్, ఫెర్రీ రోడ్డు ప్రాంతాల్లోని వరద బాధితులకు 400 మందికి నూతన దుస్తులు పంపిణీ చేశారు.వరద బాధితులను ఆదుకునేందుకు అతి తక్కువ సమయంలో

కాకినాడ సంకల్ప్ లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు సామ రాజేశ్వరి చేసిన కృషిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ జిల్లా ఉప గవర్నర్లు వేలూరి సూర్యనారాయణ, ఈవీవీ ఈశ్వర్ కుమార్, ఐ పి డి జి మంజులూరి విశ్వేశ్వరరావు,రిజీయన్4 ఆర్ సి వడ్డాది జ్యోతి, రీజియన్5 ఆర్ సి ఎన్ నాగలక్ష్మి , రీజియన్2 ఆర్ సి ఎం పూర్ణిమ,యానం లైన్స్ క్లబ్ ప్రతినిధులు బొండాడ నవీన్, ముదునూరి సహదేవ రాజు, బి శ్రీనివాస్, పి ఉమామహేశ్వర రావు, కే ఉమా శంకర్, మాజేటి సత్య భాస్కర్, వంకాయల నరేంద్ర, లయన్స్ క్లబ్ కాకినాడ, కాకినాడ సఖి, ప్రొఫెషనల్, స్టార్స్, శ్రీ భీమేశ్వర, మనం, గోల్డెన్ జూబ్లీ, సంకల్ప, మైత్రి, ఎలైట్, తదితర లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



ఆనందపురం : భారత జాతీయ త్రివర్ణ పతాక రూప కర్త, స్వాతంత్ర సమర యోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలు మండ లంలోని వేములవలస ప్రాథ మిక పాఠశాలలో ఘనంగా జరిగాయి. స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పాఠశాల విద్యార్థుల మధ్య వెంకయ్యను స్మరించు కుంటూ కేక్ కట్ చేశారు. విద్యార్థులకు త్రివర్ణ పతాకాలు అందజేసి విశిష్టతను చాటి చెప్పారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పింగళి వెంకయ్య మన ఆంధ్రుడు కావడం గర్వించదగ్గ విష యమన్నారు. ఈ కార్య క్రమంలో హెచ్ఎం స్వర్ణలత, సుభాషిని, పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షురాలు దీక్ష, అంగన్వాడీ టీచర్ నదియా, వడ్ల భార్గవ్, నడిమింటి అప్పల రాజు, బోధ రాజు, కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పింగళి వెంకయ్య

# 146వ జయంతి ఉత్సవాలు





సీఎంవో అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పింగళి వెంకయ్య స్వస్థలం కృష్ణా జిల్లా భట్లపెనుమర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, నగరిలో మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో జయంత్యుత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే, పింగళి వెంకయ్యపై రూపొందించిన ప్రత్యేక కవర్‌ను పోస్టల్ శాఖ ఆవిష్కరించింది.



# దేశభక్తి ఉప్పొంగేలా వేడుకలు







పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ల తో కలసి పాల్గొన్నారు. ర్యాలికి ముందుగా పోలీస్ బ్యాండ్ వాయిద్యాన్ని అందించింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ షా, పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ లతో కలిసి జాతీయ పతాకాని కి వందనం చేసారు. ఈ సందర్భంగా నగర మేయరు మాట్లాడుతూ జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య మన ఆంధ్రుడు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. అదే విధంగా బళ్లారి రాఘవ నాటక రంగం ద్వారా ప్రజలను ఉత్తేజ పరుస్తూ జాతీయ ఉద్యమంలో పాలు పంచుకున్నారని తెలిపారు.

మున్సిపల్ కమీషనర్ లక్ష్మి షా మాట్లాడుతూ మన రాష్ట్రంలో మచిలీపట్నం లో జన్మించిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ప్రపంచం మొత్తం గర్వించ తగ్గ వ్యక్తి అని, అంతేకాకుండా తెలుగు వాడు కావడం ఆంధ్రులకు గర్వకారణం అన్నారు. పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆజాదీ





కా అమృత్ మహెూత్సవ్ సందర్భంగా ఆగష్టు 1వ తేది నుండి 15వ తేది వరకు హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పింగళి వెంకయ్య 146వ జయంతి ఉత్సవాలతో పాటు బళ్లారి రాఘవ జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా అన్నారు. అంతకుముందు పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ చిత్రపటాలకు నగర మేయరు, పోలీసు కమిషనరు, జివి యంసి కమిషనరు, మరియు పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పూల మాలలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. చివరగా సమాచార శాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్ వందన సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్ శ్రీ మతి కొండా రమాదేవి, సెక్రటరీ ఆర్ సి హెచ్. వెంకట రావు, రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్ వడ్డాది మధు సూధన రావు, డిఆర్వో శ్రీనివాసమూర్తి, జివి యంసి అదనపు కమిషనరు శ్రీనివాస్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డీఈఓ చంద్రకళ, డీఎస్ఓ ఎన్.సూర్యారావు, సోషల్ వెల్ఫేర్ జెడీ రమణమూర్తి, ఇతర జిల్లా అధికారులు, నగర పౌరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 14వవార్డు నరసింహనగర్లో అభివృద్ధి పనులను పరిశీలించిన కె.కె రాజు



సీతమ్మధార(విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గం14వ వార్డు పరిధి నరసింహనగర్ పోర్టు స్టేడియం వెనుకాల జరుగుతున్న మెయిన్ బి.టి రోడ్ అభివృద్ధి పనులను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ మేరకు బిటి రోడ్ పనితీరును కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 50వార్డు కార్పొరేటర్ వి.ప్రసాద్,48వార్డు ఇంచార్జ్ నీలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కంపెనీల టాక్స్ ఎగవేతపై చర్యలేమిటి?

**- రాజ్యసభలో ఆర్థిక మంత్రిని ప్రశ్నించిన విజయసాయి రెడ్డి**



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వా నికి కస్టమ్స్ డ్యూటీ, ఇతర పన్నులు ఎగవేస్తున్నందున దీనిని అరికట్టేం దుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటో వివరించాలని వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. రాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్ సంస్థలైన డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీ వంటి సంస్థలు కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసిన పలు మొబైల్ కంపెనీలకు నోటీసులు జారీ చేశాయి. కార్పోరేట్ కంపెనీలు టాక్సలు, కస్టమ్స్ డ్యూటీ చెల్లింపులో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుం టోందని ఆయన ప్రశ్నించారు. అలాగే కార్పొరేట్ కంపెనీలు ఎగవేసిన పన్నుల మొత్తం ఏమేరకు ఉన్నాయో ప్రభుత్వం మదింపు చేసిందా అని కూడా ఆయన ప్రశ్నించారు. పన్నులు ఎగవేసిన తర్వాత నోటీసులు జారీ చేయడం కంటే కార్పొరేట్ సంస్థలు నిర్ణీత సమయంలో సుంకాలు, పన్నులను తప్పనిసరిగా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. విజయసాయి రెడ్డి ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవాబిస్తూ సభ్యులు చేసిన సూచనతో ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. పన్నుల ఎగవేతకు సంబంధించి వ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నట్లుగా అంగీకరిస్తూనే, కార్పొరేట్ కంపెనీల కస్టమ్స్ డ్యూటీ ఎగవేత ఏమేరకు ఉందో ప్రభుత్వం మదింపు చేయలేదని తెలిపారు.

## తక్షణమే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించండి

**- ఎస్సీ కార్పొరేషన్ వద్ద టీడీపీ దళిత నాయకుల ధర్నా**




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీ లో ఉన్న ఎస్.సీ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు కార్యకర్తలు నిరాశ ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిమూరి గోవింద్ మాట్లాడుతూ తక్షణమే ఎస్.సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితుల ఓట్లతో గెలిచి.. దళితులను మోసం చేయడం సరికాదని అన్నారు అలాగే వైసీపీ ప్రభుత్వం ఎస్ సి, ఎస్ టి లను మోసంచేస్తుందని దళితులు,గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా తమకులాల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దారిమళ్లిస్తున్నారని దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్. సి లకు చెందిన 28 పథకాలను రద్దుచేయడం దారుణమని టి TDP తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్ డి పి ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో విశాఖ లోని ఎస్ సి కార్పొరేషన్ ను ముట్టడించారు. ముట్టడికి ప్రయత్నించిన దళిత నాయకులను పోలీస్ లు అడ్డుకున్నారు.

# పారిశ్రామిక క్యాలెండర్ రెడీ

**- 8 నెలల్లో 27 పరిశ్రమలు - ఉత్పత్తి ప్రారంభించడమే లక్ష్యం**

**- ఎంపి (రాజ్యసభ) విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం(విజయభాను న్యూస్): రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిపై జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దృష్టి సారించిందని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. వివిధ అంశాలపై మంగళవారం ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వచ్చే ఎనిమిది నెలల్లో కనీసం 27 యూనిట్లు వాణిజ్యపరంగా ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ జాబితాలో ఏటీసీ టైర్స్,రామ్ కో సిమెంట్,ఆగ్రాక్ అట్యూమినియం, బ్లూస్టార్ ఏసి,టాటా కెమికల్స్,ఓఎన్జీసి,శారదా మెటల్స్ తదితర పరిశ్రమలు ఏర్పాటు ద్వారా రూ.23,286 కోట్ల విలువైన పెట్టుబడులు వాస్తవ రూపంలోకి రావడమే కాకుండా 20,974 మందికి ఉపాధి లభిస్తుందనన్నారు. ఇప్పటికే మూడేళ్లలో 2.48 లక్షల మందికి ఉపాధి లభించిందని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తర నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు

# శంఖుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుకు వెళ్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె 5వ జోన్, 51, 53వ వార్డుల పరిధిలోని కళ్యాణ్ నగర్, సీతానగర్ గార్డెన్, శంకర్ నగర్, ఉడా కాలనీ శివనగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.153.50లక్షల రూపాయలతో తారు రోడ్లు, సిసి రోడ్లు, సిసి కాలువలు, కల్వర్టులు, శివ నగర్ హిందూ బరియల్ గ్రౌండ్ లోని కాంపౌండ్ వాల్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, స్థానిక వార్డు కార్పొరేటర్లు రెయ్య వెంకటరమణ , బర్కత్ అలీతో కలిసి ముందుగా 53వ వార్డులో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అందరి సహకారంం నగరంలో ఉన్న ప్రతి వార్డుని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్తు, పారిశుధ్యంతో పాటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, వాలంటరీ వ్యవస్థ ద్వారా వివరాలు సేకరించి అర్హులైన కొత్తవారికి ఈ నెలలో పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్ వావిలిపల్లి ప్రసాద్, జోనల్ కమిషనర్ కృష్ణ, కార్యనిర్వహణ ఇంజనీర్ శ్రీనివాస్, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, సచివాలయం సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతికి నిస్వార్థ సేవలు అందించిన పింగళి వెంకయ్యను

# ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

**- సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి**




జ్ఞానాపురం (విజయభాను న్యూస్): సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్లు భారత జెండా నిర్మాత పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు.

పింగళి వెంకయ్య భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన 1876 ఆగస్టు 2వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం సమీపంలోని భట్లపెనుమర్రులో జన్మించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య మహాత్మాగాంధీకి గట్టి అనుచరుడు అని, భారత జాతీయ జెండాకు ఆధారమైన జెండా రూపకర్త అని అన్నారు.

19 సంవత్స రాల వయస్సులో అతను తన దేశంపై ప్రేమను పెంచుకున్నాడు మరియు జాతీయ ఉద్యమంలో పాల్గొన్నాడు.

అతను పర్యావరణవేత్త, భూగర్భ శాస్త్రవేత్త మరియు వ్యవసాయ శాస్త్రవేత్త, బాగా నేర్చుకున్న వ్యక్తి. భారతీయులందరిలో జాతీయ సమగ్రతను పెంపొందించేలా త్రివర్ణ పతాకాన్ని రూపొందించాడు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మాట్లాడుతూ దేశానికి నిస్వార్థ సేవలందించిన పింగళి వెంకయ్య వంటి వారిని గౌరవించాలని, స్మరించు కోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. డాక్టర్ జె.నిర్మల కృతజ్ఞతలు తెలుపుతూ పింగళి వంకయ్య కృషిని కొనియాడారు.

అనంతరం జాతీయ త్రివర్ణ పతాకాలు, పింగళి వెంకయ్య చిత్రపటం ఉన్న ప్లకార్డులు పట్టుకుని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీగా వెళ్లి నివాళులర్పించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ Sr. షైజీ పిడి విద్యార్థులను, అధ్యాపకులను అభినందించి పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

## ఆగస్టు, సెప్టెంబరుల్లో సాధారణ వర్షపాతమే -తెలంగాణలో వర్షాలు ఎక్కువే

విశాఖపట్నం: నైరుతి రుతుపవనాల సీజన్‌లో కీలకమైన ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో దేశంలో సాధారణ వర్షపాతం నమోదు కానున్నది. వాయువ్య, దక్షిణ, మధ్య భారతంలో ఎక్కువ ప్రాంతాల్లో సాధారణం, అంత కంటే ఎక్కువగా... తూర్పు, ఈశాన్య భారతంలో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదుకానున్నది.

ఈమేరకు భారత వాతావరణ శాఖ రెండు నెలలకు సంబంధించి బులెటిన్ విడుదల చేసింది. ఆగస్టులో ఆంధ్ర (ఉత్తర కోస్తాతప్ప), తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలోని తూర్పుప్రాంతం, రాజస్థాన్ నుంచి కశ్మీర్ వరకు ఉన్న ప్రాంతాలు, యూపీలో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు కురుస్తాయి. మధ్య భారతంలో మహారాష్ట్ర నుంచి ఛత్తీస్‌గఢ్ వరకు, కర్ణాటకలో పడమర ప్రాంతం, కేరళ, తూర్పు, ఈశాన్యభారతంలో లోటు వర్షపాతం నమోదుకానున్నదని తాజా బులెటిన్ వెల్లడించింది. కాగా పసిఫిక్ మహాసముద్రంలో ప్రస్తుతం ఉన్న 'లా నినా' పరిస్థితులు ఈ ఏడాది చివరకూ కొనసాగుతాయి.

# తల్లి పాల ఆరోగ్యంపై గీతం వైద్య విద్యార్థుల ర్యాలీ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ పిలుపునిచ్చారు. స్థానిక పెదజాలరపేట మరియు మోదవలస లో నిర్వహించిన వైద్య మరియు నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల వారోత్సవాలు అవగాహన ర్యాలీని మంగళవారం ప్రారంబించారు. తల్లి పాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని పాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యానికి మంచిదన్నారు. జిమ్సర్ సామాజిక వైద్య విభాగం నిపుణులు డాక్టర్ నాగమణి, డాక్టర్ రాజ్యలక్ష్మి హజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55 శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతున్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు. బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మూడు రోజుల పాటు అందే తల్లి పాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించటం తప్పనిసరి అని అన్నారు.

తల్లి పాల వల్ల రోగ నిరోధక శక్తి పెరగటంతో పాటు జీర్ణాశయ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని వెల్లడించారు. ఉద్యోగం చేసేవారు సైతం తల్లి పాల సంస్కృతిని విడనాడకుండా కొనసాగించాలని ఆయన సూచించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. ర్యాలీలో పోషకాహరలోపం తప్పిద్దాం-తల్లిపాలు ఇప్పిద్దాం, డబ్బాపాలు వద్దు- తల్లిపాలు ముద్దు, చనుబాల పోషణ ఆరోగ్యానికి రక్షణ అనే నినాదాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

# జాతీయ జెండా సృష్టికర్త తెలుగు వ్యక్తి కావడం గర్వకారణం

**- జాతీయ సమైక్యతకు చిహ్నం త్రివర్ణ పతాకం**

**- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.శివశంకర్**




మాధవధార (విజయభాను న్యూస్): దేశం గర్వించేలా జాతీయ పతాకాన్ని రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్య తెలుగు వ్యక్తి కావడం గర్వకారణమని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.శివశంకర్ అన్నారు.పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా విశాఖపట్నం జన సేన కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నాయకులు,కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికిపలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారన్నారు.గాంధీజీ ప్రోద్బలంతో త్రివర్ణపతాకం అంకురార్పణకు వెంకయ్య శ్రీకారం చుట్టారన్నారు. హిందువులకు చిహ్నంగా కాషాయం,ముస్లింలకు చిహ్నంగా ఆకుపచ్చ ఇతర మతాలకు చిహ్నంగా తెలుపు చేర్చి త్రివర్ణ పతాకాన్ని రూపొందించారన్నారు.మధ్యనున్న రాట్నం గ్రామ జీవనాన్ని,రైతు కార్మికత్వాన్ని స్ఫురింప చేస్తుందన్నారు. దేశ సమగ్రతకు,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే త్రివర్ణ పతాకాన్ని రూపొందించి జాతిని ఏకం చేసేందుకు పింగళి వెంకయ్య కృషి చేసారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, సీనియర్ నాయకులు సంకు వెంకటేశ్వరరావు,నానాజీ తదితరులు పాల్గొని పింగళి వెంకయ్య కు ఘన నివాళులర్పించారు.

### రుషికొండ నిర్మాణాలు..

## వైసీపీ చేస్తున్న అతిపెద్ద అరాచకం

*సీఎం జగన్‌పై ఎమ్మెల్సీ మాధవ్ మండిపాటు*

విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ మండిపడ్డారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. రుషికొండ నిర్మాణాలు.. వైసీపీ చేస్తున్న అతిపెద్ద అరాచకమని అన్నారు. రుషికొండ ఏరియాలో ముఖ్యమంత్రి నివాసం నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. మద్యం విషయంలో మాట తప్పి.. మడమ తిప్పారని, కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యం.. జగన్ సర్కార్ ప్రజలకు ఇవ్వడం లేదని విమర్శించారు. వైసీపీ కార్యకర్తలకే ఉచిత బియ్యం అందుతున్నాయని ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు.



## 'విద్యారంగంలో దేశంలోనే ఎవరు చేపట్టనన్ని సంస్కరణలు తెచ్చాం'

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇండి యురో సింక్రనైజెషన్ స్కిల్ క్లస్టర్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'ఫెస్టో ఎక్స్‌పోటైనర్' వాహనాన్ని ప్రారంభిం చారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో చల్లా మధుసూదన్ రెడ్డి, ఎస్‌డీ అండ్ టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారు సత్యనారాయణ, ఎండీ APSSDC, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసి రాజశేఖర్ పాల్గొన్నారు. ఫెస్టో ఎక్స్‌పోటైనర్ వాహనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. 'నూతన జాతీయ విద్యా విధానం వస్తుందంటున్నారు. కానీ దాని కన్నా ముందే ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com